Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara, Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

## పత్రికాప్రకటన

భారీగా తగ్గిన విద్యుత్ ఉత్పత్తి

# విద్యుత్ సరఫరాకు ఈనెల 11వరకు అంతరాయం

రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పాదన కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడడంతో ఈనెల 8 నుంచి 11 వరకు ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం కార్పొరేట్ కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదలచేశారు. రాష్ట్రంలోని ఏపీ జెన్కో, మరికొన్ని ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతున్నందున రానున్న రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని గ్యాస్, బొగ్గు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో దాదాపు రోజుకు 1420 మెగా వాట్లు (34 ఎం.యు) రానున్న రెండు రోజులలో తగ్గనుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఏపీ ట్రాన్స్కోనుంచి ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పాదన తగ్గిందని దానితో విద్యుత్ సరఫరాలో కోత విధించడం అనివార్యమౌతోందని ఆయన తెలియజేశారు. కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో 180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితగ్గిందని,కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్లో 500 మెగా వాట్లు,కోనసీమ 300 మెగావాట్లు, విజ్జేశ్వరం 100 మెగావాట్లు, స్పెక్ట్రమ్ 46 , జీవీకే 46,ల్యాకో 115 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 1420 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో విద్యుత్ కోత అనివార్యమౌతుందని కంపెనీ తెలియజేసింది.

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాలకు 1600 మెగావాట్లు విద్యుత్ అవసరం కాగా 200 మెగావాట్లు విద్యుత్ కొరత ఏర్పడినందువలన సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో అవసరానుగుణంగా గంట నుంచి రెండుగంటల పాటు విద్యుత్ నిలిపివేయాల్సి వస్తుందని కంపెనీ తెలియజేసింది. వినియోగదారులకు కలుగుతున్న అంతరాయానికి,అసౌకర్యానికి చింతిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ వినియోగదారులు ఏపీఈపీడీసీఎల్కు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam,Vizianagaram,Srikakulam,
East Godavari,West Godavari Districts.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:09-03-11